నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 28, జూన్ 2024
పేజీలు: 04



# రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపిస్తాం..

## ఆగస్టు కన్నా ముందే మాఫీ చేసి చూపుతం..

### ప్రజాభిప్రాయం సేకరించి విధి, విధానాలు రూపొందించి అసెంబ్లీలో చర్చిస్తాం..

- గత పాలకులు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి 42వేల కోట్లు అప్పు తెచ్చి మిషన్ భగీరథ చేపట్టారు..
- రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించారు.. అయినా ఇంటింటికి తాగు నీటిని ఇవ్వలేకపోయారు..
- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేరుస్తాం.. రాష్ట్ర ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటాం
- గత పదేళ్లు పాలించిన వారు రాష్ట్ర సంపదను దోపిడీ చేసి, ఎవరికి పడితే వారికి పంచారు, 7 లక్షల కోట్ల అప్పు చేసి.. పారిపోయారు
- రామగుండంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మించేందుకు ప్రణాళికలు చేస్తున్నాం త్వరలో శుభవార్త వింటారు
- ప్రణాళికాబద్ధంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- త్వరలో సీతారామ ప్రాజెక్టు నుంచి నీళ్లు పారిస్తం
- ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటాం, పైసా పైసా పోగుచేసి సంపదను సృష్టిస్తాం.. ఆ సంపదను రాష్ట్ర ప్రజలకే పంచుతాం
- కొత్తగూడెం పాల్వంచ రెండు పట్టణాలు కలిపి కార్పొరేషన్ ఏర్పాటు, స్థానికంగా ఐటీ హబ్ ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలిస్తాం

2 లో

# సీఎం దృష్టికి ఓరుగల్లు సమస్యలు

వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి)–జూన్ 27:

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వరంగల్ జిల్లా సమస్యలు తీసుకెళ్లేందుకు జిల్లా ప్రజా ప్రతినిధులు సిద్ధమయ్యారు. చాలా కాలానికి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఉమ్మడిగా ముఖ్యమంత్రి దృష్టికి జిల్లాలో నెలకొన్న సమస్యలు, అపరిష్కృత పథకాలు, ప్రాజెక్టులు, చేపట్టనున్న కార్యక్రమాల గురించి తేనున్నారు. గత పది ఏళ్లుగా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు ఉమ్మడిగా సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లిన సందర్భాలు చాలా అరుదుగా ఉన్నాయి. గతంలో మిగతా 2లో..

## నేడు సీఎం రేవంత్ జిల్లా పర్యటన



# ప్రైవేట్ హాస్పిటల్స్‌లో తనిఖీలు చేపట్టిన డిప్యూటీ డీఎంహెచ్ఓ..

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్) –జూన్ 27:

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి ఆదేశాల మేరకు తొర్రూరు పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులలో గురువారం తొర్రూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్ నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు.. ఈ తనిఖీలలో నోధాస్పటల్, సుప్రజా హాస్పిటల్, విజయలక్ష్మి క్లినిక్ డయాగ్నస్టిక్స్ మరియు మాతృశ్రీ డయాగ్నస్టిక్స్ ఉన్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా మాతృశ్రీ డయాగ్నస్టిక్స్ అనుమతి లేకుండా నడుపుతున్నట్లు గుర్తించామని త్వరలోనే వీరికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని డిఎంహెచ్ఓ మురళీధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్ట ప్రకారం మిగతా 2లో..







## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం

# రూ.26వేలు ఇవ్వాలి

- మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి
- ఆధ్వర్యంలో మున్సిపల్ ముందు ధర్నా.. కమిషనర్‌కు వినతిపత్రం
- జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్..

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, భామిని రఘుపతి (స్టేట్ కోఆర్డినేటర్)–జూన్ 27:

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మున్సిపల్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించే పిఆర్‌సిలో కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని కార్మికులందరినీ మిగతా 2లో..

### మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం

# రూ.26వేలు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి..)

పర్మనెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు మున్సిపల్ కార్మికులకు సమస్యలు పరిష్కరించాలని జీతాలు పెంచాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 7 నెలలుగా వస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుంది అన్నారు. మన పక్కకు ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులకు 21000 రూపాయల జీతం ప్రతి నెల ఇస్తున్న తెలంగాణ రాష్ట్రంలో మాత్రాన చాలా తక్కువ వేతనం ఇస్తున్నారు అన్నారు మార్కెట్లో విపరీతంగా నిత్యవసర సరుకులు పెరుగుతున్న మున్సిపల్ కార్మికులకు మాత్రం జీతాలు పెరగడం లేదన్నారు . రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రెండో పిఆర్సి లో పెరిగిన ధరలకు మున్సిపల్ కార్మికులకు 26వేల రూపాయలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్మికులు అనేక సంవత్సరాల నుంచి పనిచేస్తున్న పర్మినెంట్ కావడం లేదు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపాలిటీలో ఉన్న ప్రజలకు సేవ చేయడంలో మున్సిపల్ కార్మికులు ముందు ఉన్నారు కరోనా సమయంలో కూడా వారి ప్రాణాలు లెక్క చేయకుండా ప్రజలకు సేవ చేసిన విషయం అందరికీ తెలిసిందన్నారు తక్షణమే కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని అయినా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు అంజయ్య రవి బాలరాజ్ శ్రీనివాస్ నర్సింలు రాజు దుర్గాప్రసాద్ లక్ష్మి మొగులమ్మ రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.




### ప్రైవేట్ హాస్పిటల్స్‌లో తనిఖీలు చేపట్టిన

# డిప్యూటీ డిఎంహెచ్ఓ..

(మొదటిపేజీ తరువాయి..)

ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు ధరల పట్టికను డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యానికి సూచించారు అంతేకాకుండా బయో మెడికల్ వెస్ట్ మేనేజ్మెంట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను ప్రతి హాస్పిటల్ వారు పాటించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# రూ.2లక్షల రుణమాఫీ చేసి చూపిస్తాం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి, మాగి ముఖేష్,ఖమ్మం బ్యూరో జూన్ 27:**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఇవ్వదు ఇవ్వదు అని ప్రచారం చేశారు, మేము ఒకేసారి 7,500 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం.. ఇప్పుడు రైతుకు రుణమాఫీ చేయరు.. చేయరు ..అని ప్రచారం చేస్తున్నారు.. ఇది ఇందిరమ్మ ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని చేసి చూపిస్తామని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం కొత్తగూడెం పట్టణంలో తాగునీరు, రహదారులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఎన్ని రకాల ఆటంకాలు ఉన్న.. రెండు లక్షల రైతు రుణమాఫీ అమలు చేసి చూపిస్తామని, ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తాం, ఈ కార్యక్రమాన్ని ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. ఇక రైతు భరోసా విషయానికొస్తే ఎవరికి ఇవ్వాలి, ఎలా పంపిణీ చేయాలి అన్నది ప్రజల నుంచి అభిప్రాయం సేకరించి, విధి విధానాలు రూపొందించి, అసెంబ్లీలో చర్చకు పెట్టి చట్టం చేసి కచ్చితంగా రైతు భరోసా ఈ రాష్ట్ర రైతులకు అందజేస్తామన్నారు. ప్రజల సొమ్ము నిరుపయోగం కాకుండా, ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటామన్నారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన నాయకులు ఖజానాను దోపిడీ చేశారు, ఎవరికి పడితే వారికి పంచారు.. 7 లక్షల కోట్ల అప్పు చేసి పారిపోయారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మాత్రం రూపాయి రూపాయి పోగు చేసి అర్థవంతంగా ప్రభుత్వ నిధులను ఖర్చు చేస్తుందన్నారు. సంపదను సృష్టిస్తాం.. ఆ సంపదను రాష్ట్ర ప్రజలకు పంచుతామని ధీమా వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పేరుతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి గత పది ఏళ్ళు పాలించిన వారు 42 వేల కోట్లు అప్పు తెచ్చారు, అయినా ఇంటింటికి తాగునీరు రాని దుస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. కొత్తగూడెం పట్టణంలో తాగునీటి సరఫరాకు 150 కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం వచ్చిందని, నల్గొండ జిల్లాలోని ఆలేరు నియోజకవర్గానికి 150 కోట్లతో తాగునీరు అందించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. కొత్తగూడెం, పాల్వంచ రెండు పట్టణాలను కలుపుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు అవకాశం ఉంటే తప్పకుండా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం పట్టణానికి ఒకటే దారి ఉంది.. ట్రాఫిక్ జామ్ అయితే ఇబ్బందులు ఏర్పడతాయి... ఈ సమస్య పరిష్కారానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి గాను స్థల సేకరణ కూడా పూర్తయిందని తెలిపారు. ఆర్ఓబి నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిధులు మంజూరు చేశారని, రాష్ట్రవ్యాప్తంగా ఆర్వో బీల నిర్మాణానికి రోడ్లు భవనాల శాఖ మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. కావలసినంత స్థలం, నీరు, బొగ్గు అందుబాటులో ఉన్నందున రామగుండంలో సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం, త్వరలోనే శుభవార్త వింటారని డిప్యూటీ సీఎం తెలిపారు. కొత్తగూడెంలో ఐటీ హబ్ నిర్మాణానికి కావలసిన స్థలం ఏర్పాటు చేసేందుకు సింగరేణి యాజమాన్యంతో చర్చిస్తానని, టైర్ టు సిటీ, పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం అభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి ఐటి హబ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.




గత పాలకులు సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి 9000 కోట్లు ఖర్చు చేసి ఒక ఎకరాకు కూడా నీరు ఇవ్వలేకపోయారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివరాలన్నిటిని తెప్పించుకున్నాం, ఆరు నెలల్లో పూర్తి చేయగలిగేవి ఏంటి, ఏడాదిలో, మూడు సంవత్సరాల కాలంలో, ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించే అవకాశం ఉన్న అన్ని ప్రాజెక్టులను గుర్తించామని తెలిపారు. వీటినీ ప్రాధాన్యత క్రమం లో పూర్తి చేసి సాగునీరు అందిస్తాం, త్వరలోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని పారిస్తామన్నారు. 70 కోట్లతో వైరా ప్రాజెక్టుకు లింకు కెనాల్ ను అనుసంధానం చేస్తున్నట్టు వివరించారు.

# సీఎం దృష్టికి ఓరుగల్లు సమస్యలు

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు అంతా ఒకే బీఆరెస్ పార్టీకి చెందిన వారైనప్పటికీ, ముఖ్యమంత్రి, అధిష్టానంలోని ఒకరిద్దరు నాయకులు స్పందిస్తే తప్ప ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రత్యేకంగా సీఎం దృష్టికి సమస్యలు తెచ్చిన సందర్భాలు దాదాపు లేకుండా పోయాయి. ఎన్నికల సందర్భంలో తప్ప సీఎంకు సమస్యలు విన్నవించిన సందర్భాలు దాదాపు లేనే లేవు. కేటీఆర్, హరీష్ రావుల జిల్లా పర్యటన సందర్భంగా సమస్యలు వారి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. దాదాపు జిల్లాకు చెందిన మంత్రుల పరిస్థితి కూడా ఇదే విధంగా ఇప్పటివరకు కొనసాగింది. ఇంకా ముఖ్య మంత్రిని కలవడం అనేది గగనంగా మారిన నేపథ్యంలో జిల్లా సమస్యలపై సీఎం స్వయంగా స్పందిస్తే తప్ప పరిష్కారం అయ్యేవి కావు. కానీ, బీఆరెఎస్ అధికారాన్ని కోల్పోయి తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మళ్లీ ఈ ఎమ్మెల్యేలు జిల్లా సమస్యలను సీఎం దృష్టికి తీసుకపోయే విధానం తాజాగా ప్రారంభమైంది.

**ప్రజా ప్రతినిధుల ప్రత్యేక సమావేశం..:** ఈ మేరకు జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సమావేశమై రెండు జిల్లాలకు చెందిన ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వస్తున్న నేపథ్యంలో ముందుగానే గురువారం ప్రజాప్రతినిధులు సమావేశమై ఈ అంశాలపై చర్చించారు. రేపు సీఎం పర్యటన సందర్భంగా ఈ సమస్యలను దృష్టికి తేవడంతో పాటు స్వయంగా పరిశీలించే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.రేపు వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ మంత్రి సీతక్కతో కలిసి హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు.

**సీఎంకు నివేదించనున్న సమస్యలు..:** ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి సీఎంకు నివేదించనున్న పలు అంశాలపై సమావేశం చర్చించింది. వరంగల్ నగరంలో అమలు చేస్తున్న స్మార్ట్ సిటీ ప్రాజెక్టు, భూగర్భ డ్రైనేజీ, రింగ్ రోడ్డు, కాళోజీ కళాక్షేత్రం, మామునూరు ఎయిర్ పోర్ట్, గీసుకొండ మండలంలో ఏర్పాటుచేసిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు సమస్యలపై చర్చించారు. ప్రాజెక్టుల కొనసాగింపు, నిధుల కొరత, అభివృద్ధి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తేవాలని నిర్ణయించారు. హనుమకొండ కలెక్టరేట్లో చేపట్టనున్న వనమహోత్సవం, మహిళాశక్తి కార్యక్రమం తదితర అంశాల పై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమాలోచనలు చేశారు. సీఎం పర్యటన నేపథ్యంలో ప్రోటోకాల్‌ను జాగ్రత్తగా పర్యవేక్షించడంతో పాటు, ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని మంత్రులు సురేఖ, సీతక్క అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు సత్య శారదా దేవి, ప్రావీణ్య, జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, పలువురు అధాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతులకు కౌలు రైతులకు రైతు భరోసానిచ్చి.. రైతును రాజు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం
- రాష్ట్ర మహిళా నాయకురాలు నిర్మల రెడ్డి..


**నేటి ఫోకస్ న్యూస్, మేడిపల్లి:**

రైతును రాజు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని కౌలు రైతులకు రైతులకు రైతు భరోసా అందించి రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగు పడదనే సామెతను నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆమె కొనియాడారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని కౌలు రైతులకు రైతులకు రైతు భరోసా ఎకరాకు రూపాయలు 15 వేలు అందించి రైతు మేలు కోరే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతును రాజు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు.

## అతిథి అధ్యాపక(గెస్ట్ లెక్చర్) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 27:**

కె.యన్.యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాల గూడ నందు ఈ క్రింద తెలియజేసిన సబ్జెక్ట్ లలో ఖాళీ గా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా.బిక్షమయ్య తెలియజేసారు. పీ.జీ లో 55శాతం, ఎస్సీ, ఎస్టీలు అయితే 50శాతం మార్కులున్నవారు అర్హులని తెలియజేసారు. నెట్, సెట్, పీహెచ్‌డీలతో పాటు బోధనా అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలవారు వచ్చే నెల అనగా 03-07-2024 వ తేదీ సాయంత్రం 4:30 గంటల నిమిషాల లోపు కె.యన్.యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇంటర్వ్యూ తేదీ దరఖాస్తులు చేసిన అభ్యర్థుల కు తెలియజేస్తామని తెలిపారు.



**కళాశాలలోని ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు**

- తెలుగు - 01
- వాణిజ్య శాస్త్రం - 02
- కంప్యూటర్ సైన్స్ - 01





# ఆకాష్ నగర్ పార్కు అభివృద్ధి పనులు ప్రారంభం

- ప్రతి వార్డుకు రెండు ఓపెన్ జిమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలి
- పాలకులు అధికారులు ప్రజల ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలి
- కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 27:**

బోర్డు అధికారులు, ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి వార్డుకు రెండు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసేందుకు తక్షణమే నిధులు మంజూరు చేయాలనీ, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... కరోనా విపత్తు తరవాత ఆరోగ్యం పట్ల ప్రజలకు పూర్తి ఆవగాహన కలిగిందని, పాలకులు అధికారులు కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. న్యూ బోయినపల్లి ఆకాష్ నగర్ పార్కు లో బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ మంజూరు చేసిన 3.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే పార్క్ అభివృద్ధి పను లను, జంపన ప్రతాప్ పరిశీలించారు. ఆకాష్ నగర్ పార్క్ లో చిన్నారుల మహిళల షటిల్ కోర్టు, క్రికెట్ మైదానం, సీనియర్ సిటిజెన్లకు, యువతకు జిమ్ లు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. పార్క్ అభివృద్ధి లో భాగంగా చెట్ల కొమ్మలు పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారని జులై మొదటివారంలో పార్క్ ప్రారంభించి కాలనీవాసులకు అందుబాటులో తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ విభాగం ఇన్స్పెక్టర్ చౌహాన్, ధాఫెదర్ విజయ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# మహేశ్వరి థియేటర్‌లో ప్రభాస్ ఫ్యాన్స్ కేక్ కట్ చేసి సంబరాలు

**నేటి ఒక న్యూస్ ప్రతినిధి, బామిని రఘుపతి (స్టేట్ కోఆర్డినేటర్)-జూన్ : 27**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో గురువారం నాడు కల్కి సినిమా విడుదల సందర్భంగా ప్రభాస్ ఫ్యాన్స్ మహేశ్వరి థియేటర్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మరియు టిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ విచ్చేసి ప్రభాస్ ఫ్యాన్స్ సున్నం రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. చింత గోపాల్ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ ప్రభాస్ హీరోగా నటించిన కల్కి చిత్రం చిత్ర పరిశ్రమలోనే భారీ విజయం సాధించి రికార్డులు బద్దలు కొడుతుందన్నారు. ప్రభాస్ అభిమాని సున్నం రాము మాట్లాడుతూ టిఆర్ఎస్ యువనాయకులు పట్నం రవితేజ హీరోప్రభాస్ సినిమా విడుదలైన అయిన సందర్భాలలో ప్రభాస్ ఫ్యాన్స్ అయినటువంటి మాకు సహాయ సహకారాలు చేస్తూ మమ్మల్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు హీరో ప్రభాస్ నటించిన ప్రతి సినిమా కూడా పట్నం రవితేజ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ వారు చెప్పిన విధంగా సినిమా రికార్డు బద్దలు కొట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ వేణు నరేష్ విష్ణు వీరేశం ముజ్జు ప్రభాస్ ఫ్యాన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజా సంఘాల నాయకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జూన్ 27:**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గురువారం బోనకల్ మండలం లోని రావినూతల హైస్కూల్ ని సందర్శించారు.ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాల నాయకులు ఆయనని మర్యాదపూర్వకంగా కలిశారు.కలిసిన వారిలో రైతు సంఘం జిల్లా నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతు నాయక్,నవతెలంగాణ సీనియర్ జర్నలిస్ట్ తేనె వెంకటేశ్వర్లు, జి ఎం పి ఎస్ బోనకల్ మండల నాయకులు జోనిబోయిన గురవయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొని అభినదించినారు.







# రాహుల్ గాంధీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- నిరుద్యోగ విద్యార్థుల వలన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- మోతిలాల్‌కు ఏం జరిగినా ప్రభుత్వందే బాధ్యత..
- నిరుద్యోగుల పక్షాన బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది
- గ్రూప్ వన్ 1:100 పద్ధతిలో ఎంపిక చేయాలి..
- బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 27:**

గ్రూప్స్, నిరుద్యోగుల డిమాండ్స్ పరిష్కారం కోరుతూ గాంధీ ఆసుపత్రిలో ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకుడు మోతిలాల్ నాయక్ ను, బి.ఆర్.ఎస్ అధికార ప్రతినిధి డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ పరామర్శించి వారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... గత నాలుగరోజులుగా ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా మోతిలాల్ నాయక్ ఆమరణ దీక్ష చేస్తున్నా వారి విజ్ఞప్తిని వినే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటు అని హెద్దేవా చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రాహుల్ గాంధీ గారు నిరుద్యోగులకు లేని భ్రమలు కల్పించి అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం, 46 జీఓ ను రద్దు చేస్తాం, మెయిన్స్ పరీక్ష నిష్పత్తి 1:50 నుండి 1:100 కు పెంచుతాం అని నమ్మ బలికి విద్యార్థులను, నిరుద్యోగులను నట్టేట ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం నీ అన్నారు. నేడు ఉపముఖ్యమంత్రిగా మీ ప్రభుత్వంలో బాధ్యతలు నిర్వహిస్తున్న భట్టి విక్రమార్క గతంలో కాంగ్రెస్ శాసన సభాపక్ష నాయకునిగా ఉన్నప్పుడు గ్రూప్ 1 మెయిన్స్ కు 1 : 100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని అసెంబ్లీ వేదికగా డిమాండ్ చేశారు. ఇప్పుడు ఆ వైఖరి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎందుకు తప్పుకుంటున్నదో భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల, విద్యార్థుల జీవితాలతో అశోక్ నగర్ ఇన్స్టిట్యూట్లలో రాహుల్ గంధీగారు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలమి, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పి కేవలం 11,000 ల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారమి తెలిపారు.

గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు 503 ఉద్యోగాల భర్తీ కోసం గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇవ్వటం జరిగిందాని, మీరు వాటికి మరో 60 ఉద్యోగాలు చేర్చి మొత్తం 563 ఉద్యోగాలతో కొత్త నోటిఫికేషన్ వేసి, అభ్యర్థులు నుండీ పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారనీ చెప్పారు. ఈ రాష్ట్రమంతా ధర్నాలతో దద్దరిల్లిల్లుతుందాని, మానిఫెస్టో అంటే రాజకీయాలకు భగవద్గీతతో సమానం అలాంటి దానినే తుంగలో తొక్కారు అంటే ఈ రాష్ట్రాన్ని ముంచడం ఖాయమని అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులు పెట్టిన భిక్ష వల్లే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. వారిని వారి న్యాయమైన డిమాండ్లను నేడు మీరు పట్టించుకోవడం లేదు. మోతీలాల్ కు ఏమైనా పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారితో చర్చలు జరిపి వారి యొక్క న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చేలని బి.ఆర్.ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోసులు శ్రీనివాస్, నిరుద్యో జేఏసీ నాయకులు జనార్ధన్, టిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు దశరథం, నాగరాజు, జంగయ్య, విద్యార్థులు మరియు నిరుద్యోగులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు పంటలపై అవగాహన

- వ్యవసాయ విస్తరణ అధికారి సీతారాం..

**ఉమ్మడి మహబూబ్ నాగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జూన్ 27:**

రైతులకు విత్తనాల విషయంలో వ్యవసాయ పంట పొలాల్లో ఎలాంటి విత్తనాలు వేస్తే అధిక దిగుబడి వస్తుందని వస్తుందని గురువారం వటవర్లపల్లి గ్రామంలో ప్రత్తి పంటను వ్యవసాయ అధికారి సీతారాం పరిశీలించడం జరిగింది. పంట పొలాల్లో రైతులకు పంటల, ఎరువుల గురించి సంపూర్ణంగా తెలియజేయడం జరిగింది. ప్రతి పంటకు నత్రజని 48 కేజీలు భాస్వరము, 24 కిలోలు మరియు పొటాషియం 24 కేజీల చొప్పున వేసుకోవాలని రైతులకు వివరంగా సూచించారు. ఎరువులను దుక్కిలో లేదా విత్తనం విత్తిన 15 రోజుల లోపల వేసుకోవాలన్నారు. భాస్వరం ఎరువులు వేయడం ద్వారా వేరు వ్యవస్థ బాగా వృద్ధి చెంది మొక్కలు బలంగా పెరగడానికి ఉపయోగపడుతుందన్నరు. సిఫారసు చేసిన నత్రజని మరియు పొటాషియం ఎరువులను విత్తిన 30, 60, 90 రోజులలో మూడు సమభాగాలుగా చేసి మొక్కకు 5 నుండి 7 సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని రైతులకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రైతులు శంకర్, ప్రభాకర్, మల్లేష్, శ్రీను పాల్గొన్నారు.





# సూపర్ స్టార్ కృష్ణ అవార్డు అందుకున్న షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ టిల్లు రమేష్

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్ న్యూస్)-జూన్ 27:**

త్యాగరయసభలో కలనిలయం సంస్థ ఆధ్వర్యంలో టిల్లు రమేష్ కు అల్లాణి శ్రీధర్ డైరెక్టర్ ఆర్య వైస్యా కార్పొరేషన్ చైర్మన్ సుజాత గుప్తా, సీనియర్ జర్నలిస్టు వినాయకరావు, మాజి మంత్రి వేణుగోపాల చారి, వీరా రాయబోగా రాయులు, గుర్రం విజయకుమార్, మల్లెపూల వెంకటరమణ, సూపర్ స్టార్ కృష్ణ అవార్డు 81వ జయంతి వేడుకల సందర్భంగా షార్ట్ ఫిలిం యాక్టర్ ప్రొడ్యూసర్ టిల్లు రమేష్ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిల్లు రమేష్ మాట్లాడుతూ కళాకారులకు అవకాశాలు ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. పాత్రికేయులకు మీడియా మిత్రులకు ధన్యవాదాలు చెప్పడం జరిగింది.



# ఎర్రుపాలెం మండల గ్రామీణ వైద్యుల సమావేశం

- గ్రామీణ వైద్యుల ఎర్రుపాలెం మండల అధ్యక్షులు పుల్లారెడ్డి ఆధ్వర్యంలో

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి**
**మాగి ముఖేష్,ఎర్రుపాలెం జూన్ 27:**

ఎర్రుపాలెం మండలంలోని గ్రామీణ వైద్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం నాడు గ్రామీణ వైద్యుల ఎర్రుపాలెం మండల అధ్యక్షులు పుల్లారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గ్రామీణ వైద్యుల పై జరుగుతున్న దాడులను నివసిస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి కొండలరావు జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాసరావు మరియు జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎస్ రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి ముజే మరియు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మరియు గ్రామీణ వైద్యులు మేకల రమేష్ మరియు మండలంలో ఉన్న గ్రామీణ వైద్యులందరు పాల్గొన్నారు.